

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 166,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,ఆదివారం , తేదీ : 18-10-2026

భారీ సాయం కోసం భారత్‌కు నేపాల్.. బలేన్ షా టూర్‌పై ఆసక్తి



- బాలేంద్ర షా నవంబరు 22 లేదా 23న భారత్‌కు వచ్చే అవకాశం
- పునర్నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం కోరుతున్న నేపాల్
- సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఒప్పందంపై చర్చలు
- మూడు కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి కోరుతున్న నేపాల్
- మూడు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం

2లో



2లో

ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ పేపర్లే కావాలి..

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి: డీఎంకే కీలక తీర్మానాలు

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రద్దు చేయాలని తీర్మానం
- ఎన్నికల అవకతవకలపై రాష్ట్రపతికి ఫిర్యాదుకు నిర్ణయం
- కాంగ్రెస్, టీవీకే పార్టీలది ద్వంద్వ వైఖరి అంటూ డీఎంకే విమర్శలు



2లో

ఘోర బస్సు ప్రమాదం.. లోయలో పడిన వాహనం, 8 మంది మృతి!

రాజస్థాన్‌లో బస్సు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి
మృతుల్లో ఐదుగురు మహిళలు, మరో 17 మందికి గాయాలు
భోపాల్ నుంచి ఖాటూ శ్యామ్‌కు వెళ్తుండగా ప్రమాదం

ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు

టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయమన్న షర్మిల

టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్

- స్థానిక ఎన్నికల్లో హింసపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై ప్రశ్నలు
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్



అమరావతి: టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ.. మిగతా 2 లో

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర.. చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం

తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ

- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం
- తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, మిగతా 2 లో



2లో

కష్టకాలంలో రైతు కూలీలకు రూ.12 వేల హామీ నెరవేర్చాలి

- వచ్చే 8 నెలలు వర్షాలు లేవని తెలుస్తున్న నేపథ్యంలో ఇకనైనా వెంటనే మరమ్మతులు చేయించాలి
- ఉపాధి పనుల కోసం దూరప్రాంతాలకు వెళ్తున్న రైతు కూలీలు రోడ్డుప్రమాదాల్లో మరణిస్తున్నారు
- "ఉపాధి హామీలో పని దినాలు పెంచడం కోసం ఇప్పుడు కమిటీ వేస్తే కేంద్రానికి నివేదిక ఎప్పుడు ఇస్తారు
- అధికారంలోకి వచ్చి మూడేళ్లు కాపొస్తున్నా మేడిగడ్డ బ్యారేజీకి ఇంకా మరమ్మతులు చేయలేదు
- కల్వకుంట్ల కవిత డిమాండ్

ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు

76 రోజుల పాటు కుంభకర్ణ నిద్రపోయింది రేవంత్ సర్కారు'

- సింగరేణి కుంభకోణంపై దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు: సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్
- మీడియా ముందు మాట్లాడుడు కాదు...బొగ్గు అంశంలోనే కాదు, దమ్ముంటే నువ్వు చేసిన అక్రమాలపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు
- 'నీ బామ్మర్ది సింగరేణిలో కొల్లగొట్టిన రూ.10 వేల కోట్ల కుంభకోణంపై విచారణకి ఆదేశించు
- ఆంధ్రాలో 700 కిలోమీటర్ల కిందిదాకా నీళ్లు తీసుకుఎతున్నారు
- 70 కిలోమీటర్ల దూరమున్న మహబూబ్‌నగర్‌కి కూడా నీళ్లు తీసుకుపోలేకపోతున్నాడు





హైదరాబాద్: ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు, అని ఎందుకు అంటున్నామో తెలుసా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.'ఒక్కసారి గర్జిస్తున్న ఈ బాహుబలి పంపులు చూడండి. కేసీఆర్ నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన నార్లాపూర్ పంప్‌హౌస్‌లో ఉన్న 145 మెగావాట్ల పంపులు ఇవి. ప్రపంచంలో ఇంత పెద్ద ఇరిగేషన్ పంపులు మరెక్కడా లేవు. కృష్ణా నది మీదున్న శ్రీశైలం జలాశయానికి ఈ ఏడాది జూలై 29న ఇన్‌ఫ్లోలు ప్రారంభమయ్యాయి. కానీ 76 రోజుల పాటు కుంభకర్ణ నిద్రపోయింది మిగతా 2 లో

విద్యుత్, నీటిని పొదుపుగా వాడండి

- గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చాలా చలి ఉండేది
- ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణం ఉంది
- చలి నుంచి రక్షించుకునే రోజుల నుంచి వేడిమి నుంచి రక్షించుకునే రోజులు వచ్చాయి

హైదరాబాద్: ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ యంగ్ ఫిల్మ్‌మేకర్స్ అవార్డుల వేడుకలో డిప్యూటీ సీఎం పాల్గొని పురస్కారాలు అందజేశారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చాలా చలి ఉండేదని, ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణం ఉందని గుర్తు చేశారు. చలి నుంచి రక్షించుకునే రోజుల నుంచి వేడిమి నుంచి రక్షించుకునే రోజులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 20వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉందన్నారు. మిగతా 2 లో



విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ.. జనసేన తొలి జాబితా విడుదల

ఏలూరు : రెడ్డి అప్పలనాయుడు,
మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులు,
అమలాపురం: నల్లా శ్రీధర్,

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ తొలి జాబితాను విడుదల చేసింది. మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల తొలి జాబితాను వెల్లడించింది. విజయవాడ మేయర్ జనసేన అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును ప్రకటించింది.

మేయర్ అభ్యర్థులు

విజయవాడ: వంగవీటి రాధాకృష్ణ, ఏలూరు : రెడ్డి అప్పలనాయుడు, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులు, అమలాపురం: నల్లా శ్రీధర్, చిలకలూరిపేట : తోట రాజేశ్వరి, గొల్లప్రోలు : కడారి తమ్మయ్యనాయుడు, నరసాపురం : కొత్తపల్లి శైలజ, నిడదవోలు : కల్లం జ్యోతి, పెడన: మట్టా శివపావని, పిఠాపురం: బీరా విజయ్ శేఖర్, పుత్తూరు: డి. ఏలుమలై, సాలూరు: గొర్లె విజయకుమారి, సామర్లకోట: పిట్టా జానకి రామారావు, తెనాలి: టి. వెంకటరమణారావు, తిరువూరు: పి.మాధవి.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల కోసం టీడీపీ నుంచి మరో జాబితా

మొత్తం 22 మంది అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించిన పార్టీ

- ★ మున్సిపల్ పోరు: టీడీపీ రెండో జాబితా విడుదల.. మచిలీపట్నం మేయర్ అభ్యర్థి ఖరారు
- ★ మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదా పేరు ఖరారు
- ★ జాబితాలో 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ అభ్యర్థులు
- ★ తొలి జాబితాలో ఇప్పటికే 36 మందిని ప్రకటించిన టీడీపీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 22 మందితో కూడిన రెండో జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేసింది. మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను ఈ జాబితాలో ఖరారు చేసింది. పార్టీ జాతీయ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది. ఇదీవలే 36 మందితో మిగతా 2 లో

రాజధాని అమరావతి నిర్మాణానికి ఇవ్వనున్న ప్రపంచబ్యాంకు - ఏడీబీ



2లో

మరో రూ.15వేల కోట్ల రుణం

- రాజధానిలో మొత్తం రూ.1,00,912 కోట్లతో 141 ప్రాజెక్టులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ ప్రణాళికలు సిద్ధం
- ఆ నిధులను 2031 వరకు దశల వారీగా విడుదల
- ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇప్పటికే తొలి విడతలో రూ.15 వేల కోట్లు మంజూరు
- రాజధానిలో ఇప్పటికే రూ.52,362.44 కోట్ల విలువైన 102 పనులు

కష్టకాలంలో రైతు కూలీలకు రూ.12 వేల హామీ నెరవేర్చాలి

బంజారాహిల్స్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా రైతు కూలీలకు ఏటా రూ.12 వేలను ఈ కష్టకాలంలోనైనా అందించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరవు పరిస్థితుల్లో ఉపాధి పనుల కోసం దూరప్రాంతాలకు వెళ్తున్న రైతు కూలీలు రోడ్డుప్రమాదాల్లో మరణిస్తున్నారని, ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని వారికి బీమా చేయించాలని కోరారు. హైదరాబాద్‌లో ఆమె మాట్లాడారు. "ఉపాధి హామీలో పని దినాలు పెంచడం కోసం ఇప్పుడు కమిటీ వేస్తే కేంద్రానికి నివేదిక ఎప్పుడు ఇస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావొస్తున్నా మేడిగడ్డ బ్యారేజీకి ఇంకా మరమ్మతులు చేయలేదు. వచ్చే 8 నెలలు వర్షాలు లేవని తెలుస్తున్న నేపథ్యంలో ఇకనైనా వెంటనే మరమ్మతులు చేయించాలి. కరవు రాబోతుందని నిపుణులు ముందే హెచ్చరించినా ముందస్తు చర్యలు చేపట్టడంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు' అని కవిత ఆక్షేపించారు.

తెలంగాణకు రేపటి నుంచి వర్ష సూచన..

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్: తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. ఉత్తర తమిళనాడు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. నేడు (అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి

హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

పిల్లలకూ ఇంటర్నెట్ ప్రాథమిక హక్కు..

పూర్తిగా దూరం చేయలేరు: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పిల్లలకు ఇంటర్నెట్ అందుబాటును పూర్తిగా నిరాకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇంటర్నెట్‌ను వినియోగించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 19(1)(ఘ) కింద ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉందని పేర్కొంది. పిల్లల భద్రత పేరుతో వారిని పూర్తిగా ఇంటర్నెట్‌కు దూరం చేయడం సరికాదని తెలిపింది. పిల్లల రక్షణకు, వారి స్వేచ్ఛకు మధ్య వైరుధ్యం లేదని, రెండింటినీ కాపాడాల్సిన బాధ్యత ఉందని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా వేదికలు, ఇతర ఆన్‌లైన్ సేవల్లో పిల్లలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసే క్రమంలో ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్‌లో భావప్రకటనా స్వేచ్ఛతో పాటు సమాచారాన్ని తెలుసుకునే, పొందే, ఇతరులతో పంచుకునే హక్కు కూడా ఇమిడి ఉందని వివరించింది. ఇంటర్నెట్ అనేది ఆలోచనలు, సృజనాత్మకత, సమాచార మార్పిడికి వేదిక అని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు విద్య, సమాచారాన్ని పొందేందుకు ఇంటర్నెట్ ఒక్కటే ప్రధాన మార్గంగా ఉంటోందని తెలిపింది. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఇతరులతో పరిచయాలు పెంచుకోవడానికి, తమలాంటి పరిస్థితుల్లో ఉన్నవారితో అనుసంధానం కావడానికి కూడా ఆన్‌లైన్ వేదికలు ఉపయోగపడతాయని వివరించింది. ప్రస్తుతం ఇంటర్నెట్ పిల్లలకు పూర్తిగా సురక్షితమైన వేదిక కాదని అంగీకరించిన కోర్టు.. ఆ కారణంతో వారిని పూర్తిగా దూరం పెట్టడం పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పిల్లలు ఇంటర్నెట్ వాడకూడదని నిబంధనలు విధించినంత మాత్రాన వారు దాని వినియోగాన్ని ఆపరని, నియంత్రణ లేని వెబ్‌సైట్లు, వేదికలకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆన్‌లైన్‌లో ప్రలోభాలకు గురైన, బెదిరింపులు ఎదుర్కొంటున్న లేదా వేధింపులకు గురైన పిల్లలు ఇంటర్నెట్ వాడినందుకు తల్లిదండ్రులు మందలిస్తారనే భయంతో జరిగిన విషయాన్ని చెప్పకుండా ఉండొచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల ఇంటర్నెట్ వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించడం తగిన చర్య కాదని పేర్కొంది. పిల్లల వయసుకు తగిన భద్రతా చర్యలను కోర్టు వ్యతిరేకించలేదు. తల్లిదండ్రుల అనుమతి, మార్గదర్శకత్వం, పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పిల్లల ఖాతాలకు ప్రత్యేకంగా 'చైల్డ్ మోడ్' తీసుకురావడం, ఖాతాలను ముందుగానే ప్రైవేట్‌గా ఉంచడం, తెలియని పెద్దల నుంచి వచ్చే సందేశాలు, పరిచయాలను పరిమితం చేయడం, పిల్లలకు చూపించే ప్రకటనలు, కంటెంట్‌పై నియంత్రణ విధించడం వంటి చర్యలను ప్రస్తావించింది. వీటి అమలుపై తగిన విధానాలను రూపొందించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికి వదిలేసింది. పిల్లలకు హానికరమైన అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్ల వంటి నిర్దిష్ట సేవలపై ఆంక్షలు విధించేందుకు ఈ వ్యాఖ్యలు అడ్డంకి కాదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఆన్‌లైన్ వేదికల్లో పిల్లలపై లైంగిక దోపిడీకి సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించేందుకు సమగ్ర జాతీయ డేటాబేస్ ఏర్పాటు సహా చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయండి: మోదీకి ఖర్గే లేఖ

ఢిల్లీ: కొత్త బిల్లులు, కీలక ప్రతిపాదనలపై చర్చించేందుకు తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ ప్రతిపాదనలను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందే వాటిపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేక వీగిపోయిన విషయాన్ని ఖర్గే తన లేఖలో గుర్తుచేశారు. దేశంపై తీవ్ర ప్రభావం చూపే ఇటువంటి రాజ్యాంగ సవరణ బిల్లులను మరోసారి పార్లమెంటులో ఏకపక్షంగా 'బుల్డోజ్' చేయవద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. అఖిలపక్ష సమావేశం కోసం తాను విజ్ఞప్తి చేయడం ఇది నాలుగోసారి అని ఖర్గే తెలిపారు. గతంలో ఏప్రిల్ 11, జులై 16, ఆగస్టు 27 తేదీల్లో కూడా సమావేశం నిర్వహించాలని తాను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలు వాయిదా పడిన 64 రోజుల తర్వాత కూడా ఉభయ సభలను ఇంకా ప్రొరోగ్ చేయలేదని, గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని అని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, 2026 ఏప్రిల్ 16న కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లుతో పాటు మరో రెండు బిల్లులు మరుసటి రోజే తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే.

పులివెందులలో కాల్పులు.. నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత



కడప: కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో పులివెందులలో ఒక్కసారిగా కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల కోసం పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం మొదలైంది. పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో గుంపును చెదరగొట్టి, శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఈ ఉద్రిక్తతలకు కారణమని తెలుస్తోంది. ఘటన అనంతరం పులివెందులలో భారీగా పోలీసులను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు

హైదరాబాద్: ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు, అని ఎందుకు అంటున్నామో తెలుసా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.'ఒక్కసారి గర్జిస్తున్న ఈ బాహుబలి పంపులు చూడండి. కేసీఆర్ నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన నార్లాపూర్ పంప్‌హౌస్‌లో ఉన్న 145 మెగావాట్ల పంపులు ఇవి. ప్రపంచంలో ఇంత పెద్ద ఇరిగేషన్ పంపులు మరెక్కడా లేవు. కృష్ణా నది మీదున్న శ్రీశైలం జలాశయానికి ఈ ఏడాది జూలై 29న ఇన్‌ఫ్లోలు ప్రారంభమయ్యాయి. కానీ 76 రోజుల పాటు కుంభకర్ణ నిద్రపోయింది రేవంత్ సర్కారు'అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 'అనేకసార్లు బీఆర్ఎస్ నాయకులు ఈ మోటార్లు ఆన్ చేయాలని డిమాండ్ చేస్తే మేల్కొని మొన్న నార్లాపూర్ పంప్‌హౌస్‌లో పంపింగ్ ప్రారంభించింది. ఈ సీజన్లో వరద వచ్చినప్పటి నుండి నేటి వరకు పంపింగ్ చేసి ఉంటే సుమారు 40 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉండేది. అంటే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందేది. కానీ కేవలం కేసీఆర్‌కి పేరు రావద్దు అన్న కుట్రతో ఇక్కడ నీటిని ఎత్తిపోయలేదు రేవంత్ ప్రభుత్వం!ఫలితంగానే ఇవ్వాళ తీవ్రమైన సాగునీటి కొరత ఎదుర్కొంటున్నారు తెలంగాణ రైతన్నలు'అని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే సింగరేణి కుంభకోణంపై, విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు అని ఛాలెంజ్ విసిరారు. మీడియా ముందు మాట్లాడుదు కాదు...బొగ్గు అంశంలోనే కాదు, దమ్ముంటే నువ్వు చేసిన అక్రమాలపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు అని సవాల్ విసిరారు. సింగరేణిలో కాంగ్రెస్ చేసిన కుంభకోణాలని ప్రజల ముందు పెడితే రేవంత్ రెడ్డి నిన్న అడ్డగోలుగా మాట్లాడిండు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'నీ బామ్మర్ది సింగరేణిలో కొల్లగొట్టిన రూ.10 వేల కోట్ల కుంభకోణంపై విచారణకి ఆదేశించు.సింగరేణిలో నువ్వు చేసిన సోలార్ పవర్ కుంభకోణం బయటపెడతా. సింగరేణిని బొందపెట్టి, ఇప్పుడు 70 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణిని కాదని విదేశీ బొగ్గు తేవడానికి కుట్ర చేస్తున్నాడు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు 'గతంలో రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంట్ పోకుండా అందగా నిలబడింది సింగరేణి. ఇప్పుడు అదే సింగరేణిని బద్నాం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. సింగరేణిలో రూ.3800కి టన్ను బొగ్గు దొరికితే అది వద్దు అని, విదేశాలలో రూ.12000 పెట్టి కమీషన్లు కొట్టడం కోసం బొగ్గు కొనాలని కుట్ర చేస్తున్నాడు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి పదవి రెస్యువల్ కాదు అని ఎద్దేవా చేశారు.'కరెంట్ సరఫరా వ్యవస్థను పండబెట్టి, ఇప్పుడు కొండామంటే కరెంట్ లేదు అని అబద్ధాలు చెబుతున్నాడు.ఒకనాడు 24 గంటల కరెంట్ వచ్చిన తెలంగాణలో ఇప్పుడు ఎందుకు రావడం లేదు?. అప్పుడు మేము 3.90 రూపాయలకు కొంటే కుంభకోణం అన్నారు...ఇప్పుడు 15 రూపాయలు పెట్టి కొనాలని చూస్తున్న కాంగ్రెస్ తీరుని ఏమనాలి?. రేవంత్ రెడ్డి 1000 టీఎంసీల నీళ్లను సముద్రంలో వదిలిపెట్టిండు'అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.'వృథాగా కిందికి పోయిన నీళ్లు ఎత్తిపోయకుండా ఇప్పుడు ఎల్ నినో పేరుతో చేతులెత్తేసిండు. ఆంధ్రాలో 700 కిలోమీటర్ల కిందిదాకా నీళ్లు తీసుకుపోతే, 70 కిలోమీటర్ల దూరమున్న మహబూబ్‌నగర్‌కి కూడా నీళ్లు తీసుకుపోలేకపోతున్నాడు

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల కోసం టీడీపీ నుంచి మరో జాబితా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 22 మందితో కూడిన రెండో జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేసింది. మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను ఈ జాబితాలో ఖరారు చేసింది. పార్టీ జాతీయ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది. ఇటీవలే 36 మందితో తొలి జాబితాను ప్రకటించిన టీడీపీ, తాజాగా రెండో జాబితాను విడుదల చేయడంతో ఎన్నికల బరిలో దూకుడు పెంచినట్లయింది. ఈ జాబితాలో కీలకమైన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదాను ఎంపిక చేసింది. క్షేత్రస్థాయిలో పార్టీ అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అభ్యర్థులను ముందుగానే ప్రకటించడం ద్వారా వారికి ప్రచారానికి తగినంత సమయం ఇవ్వడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ రెండు జాబితాలతో కలిపి టీడీపీ ఇప్పటివరకు మొత్తం 58 స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించినట్లయింది.

ఖరారైన అభ్యర్థుల పూర్తి జాబితా:

మున్సిపల్ కార్పొరేషన్ (1):
మచిలీపట్నం: షేక్ అబ్దుల్ అబిదా

మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీలు (21):

ఆకివీడు: నిలోఫర్ షేక్, బేతంచెర్ల: ఐ. లోకేశ్ గౌడ్, చీరాల: యెరిచర్ల హనీ స్పందన , బుచ్చిరెడ్డిపాలెం: దొడ్ల విజయలక్ష్మి, డోన్: కోట్ల సుజాతమ్మ , గుత్తి: గోవిందరాజులు తమిళ్ సెల్వి, గుంతకల్లు: యశోద, జంగారెడ్డిగూడెం: రొంగల అనుష, కదిరి: షేక్ సమీరా, కళ్యాణదుర్గం: బుట్ట లక్ష్మి, కొండపల్లి: కన్నెకంటి అమూల్య, కొవ్వూరు: జొన్నలగడ్డ రాధారాణి, నాయుడుపేట: షకీరా, నందిగామ: శాకమూరి వంశీధర్, నందికొట్కూరు: ఈ.ఎం. సబురున్నిసా, నర్సీపట్నం: చింతకాయల పద్మావతి, ప్రొద్దుటూరు: నంద్యాల రాఘవరెడ్డి, వెంకటగిరి: దొంతు శారద, ఉయ్యూరు: చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్, ఏలేశ్వరం: యార్లగడ్డ అక్షిత , ఎమ్మిగనూరు: మాచాని సునీత. ఈ జాబితాలో మహిళలకు, యువతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మున్సిపాలిటీలకు అభ్యర్థులను ప్రకటించడం ద్వారా అన్ని ప్రాంతాల్లో ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతాలను పార్టీ పంపింది. మిగిలిన స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ఖరారు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారంలోకి దిగాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది.

భారీ సాయం కోసం భారత్‌కు నేపాల్..

బలేన్ షా టూర్‌పై ఆసక్తి

ఢిల్లీ: నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారు. నవంబరు 22 లేదా 23 తేదీన ఆయన న్యూఢిల్లీకి వచ్చే అవకాశముంది. ఈ పర్యటనలో భారత్ నుంచి భారీ ఆర్థిక సాయం పొందడమే ప్రధాన లక్ష్యంగా నేపాల్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో పాటు సరిహద్దు వివాదాలు, వాణిజ్యం, విమాన మార్గాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించాలని భావిస్తోంది. ఆగస్టు 26న నేపాల్‌లో వచ్చిన భారీ వరదలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. దాదాపు 1,500 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 5,000 మందికి పైగా ఆచూకీ తెలియడం లేదు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణ పనుల కోసం భారత్ నుంచి భారీ సాయాన్ని నేపాల్ కోరుతోంది. తక్కువ షరతులతో నిధులు అందించాలని ఆశిస్తోంది. లిపులేఖ్, కాలాపానీ, లింపియధురా ప్రాంతాలపై కొనసాగుతున్న వివాదాన్ని కూడా నేపాల్ ప్రస్తావించనున్నట్లు సమాచారం. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ముందుగానే సమీక్షించాలని కోరుతోంది. భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) ధ్రువీకరణ నిబంధనల వల్ల తమ దేశ ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతోంది. ప్రస్తుతం నేపాల్‌కు వచ్చే అంతర్జాతీయ విమానాల్లో ఎక్కువ శాతం సిమరా మార్గం మీదుగానే ప్రవేశిస్తున్నాయి. దీంతో రద్దీ పెరుగుతోంది. జనక్‌పుర్, భైరహవా, నేపాల్‌గంజ్ మీదుగా కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి ఇవ్వాలని నేపాల్ కోరుతోంది. భద్రతా కారణాలతో భారత్ ఈ ప్రతిపాదనపై ఆచితూచి వ్యవహరిస్తోంది. 750 మెగావాట్ల వెస్ట్ సేతి, 480 మెగావాట్ల ఫుకోట్ కర్ణాలి, 450 మెగావాట్ల సేతి రివర్-6 ప్రాజెక్టులపై చర్చించే అవకాశముంది. భారత్ సాయంతో నిర్మించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈ పర్యటనలో ప్రారంభించనున్నారు. వరదల తర్వాత పునరుద్ధరణ పనులకు భారత్ గ్రాంట్లు, రాయితీ రుణాలు అందించాలని నేపాల్ కోరుతోంది.

ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు

టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్

అమరావతి: టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్'గా మార్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలపై సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన ఘర్షణలు రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఆందోళనకరమైన పరిణామాలని షర్మిల అన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను ఘర్షణలు, దాడులతో రణరంగంగా మారుస్తున్నారని విమర్శించారు. "కూటమిది నిజంగా పవిత్ర పాలనే అయితే దాడులు ఎందుకు? బలవంతపు ఏకగ్రీవాలు ఎందుకు? నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమెందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాడు వైసీపీ హయాంలో హింసాకాండ జరిగితే, నేడు టీడీపీ హయాంలో అంతకుమించిన ఘోరాలు జరుగుతున్నాయని ఆమె పోల్చారు. నామినేషన్ కేంద్రాల వద్ద గూండాలు స్వైరవిహారం చేస్తుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోందని, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని షర్మిల నిలదీశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సాగిస్తున్న ఈ దౌర్జన్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు రాజకీయాలకు, రక్తపాతానికి తావులేదని, అభివృద్ధి కోసం పోటీ పడాలి కానీ భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆమె పలు డిమాండ్లు చేశారు. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నామినేషన్ వేసేలా చూడాలని, బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగ కావాలి కానీ, పగలు ప్రతీకారాలకు వేదిక కాకూడదని ఆమె పేర్కొన్నారు.

రాజధాని అమరావతి నిర్మాణానికి ఇవ్వనున్న ప్రపంచబ్యాంకు - ఏడీబీ

అమరావతి : రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) మరో రూ.15 వేల కోట్ల రుణం మంజూరు చేయనున్నాయి. ఆ రెండు బ్యాంకులూ చెరో రూ.7,500 కోట్లు ఇస్తాయి. దీనికి సంబంధించిన అనుమతుల ప్రక్రియ తుది దశలో ఉంది. ఆ నిధులను 2031 వరకు దశల వారీగా విడుదల చేస్తాయి. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇప్పటికే తొలి విడతలో రూ.15 వేల కోట్లు మంజూరు చేశాయి. ఈ నిధులతో రాజధానిలో వివిధ పనులు జరుగుతున్నాయి. పనుల పురోగతిని బట్టి ఆ బ్యాంకులు దశల వారీగా నిధులు విడుదల చేస్తున్నాయి. 2029తో తొలి విడత ప్రాజెక్టు గడువు ముగుస్తుంది. ఆ రెండు బ్యాంకులతో పాటు వివిధ ఆర్థిక సంస్థల నుంచి తీసుకునే నిధులతో చేపట్టే పనుల పర్యవేక్షణకు ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీజీఎంసీ) సంస్థను నియమించేందుకు సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. ప్రస్తుతం ఉన్న పీజీఎంసీ గడువు 2027 జనవరితో ముగియనుంది. దీంతో మరో ఏజెన్సీ నియామకానికి సీఆర్‌డీఏ తాజాగా టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజధానిలో ఇప్పటికే రూ.52,362.44 కోట్ల విలువైన 102 పనులు జరుగుతున్నట్టు తెలిపింది.

కృష్ణా నదిపై రెండు బ్రిడ్జిలు

రాజధానిలో మొత్తం రూ.1,00,912 కోట్లతో 141 ప్రాజెక్టులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ ప్రణాళికలు సిద్ధం చేసింది. వాటిలో రూ.52,362

పార్లమెంట్ గ్రామాలలో పర్యటించిన ఎంపీ ఈటెల రాజేందర్





మల్కాజిగిరి పార్లమెంట్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 17 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

మల్కాజిగిరి పార్లమెంట్ కీసర డివిజన్,చీర్యాల పరిధిలోని జిన్నారం కాలనీలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.డివిజన్ లో ఉన్న త్రాగు నీటి సమస్య, వీధి దీపాలు, రేషన్ బియ్యం వంటి తదితర సమస్యలపై తొందరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోల బలరాజ్ యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లాల తిరుమల్ రెడ్డి,చేర్యాల మాజీ సర్పంచ్,కోల అశోక్ యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు,ఏలూరు సత్యనారాయణ,మాజీ వార్డు సభ్యులు,డొంకెనీ శాలిని రమేష్ గౌడ్,బిర్లపాటి,ఆంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లేష్ యాదవ్,సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,జిన్నారం కాలనీ అధ్యక్షులు సంపత్,జిన్నారం వేణు,కిరణ్,మహేష్ మరియు కాలనీలోని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- నిర్మలా జగ్గారెడ్డి

- సదాశివపేట, సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి







(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 17: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో అన్ని శాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ వలయంగా ఏర్పడి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంగీత,ణవీనూ లలితా దేవి, కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సదాశివపేట లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే అరుదైన పూల పండుగ బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ పండుగ చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుకా చిరు, కౌన్సిలర్ లు, ఉద్యోగులు పాల్గొన్నారు..

జీవో 6 అమలు చేయాలి కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలి

సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ధర్నా

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 17 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల జీవో నం.6ను అమలు చేయని పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు.శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ పాండు, డిప్యూటీ లేబర్ కమిషనర్ యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిశ్రమల్లో జీవో నం.6 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, చట్టప్రకారం బోనస్, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.42,000కు పెంచాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అక్టోబర్ 25న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వి. ప్రవీణ్ కుమార్, నాయకులు, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.



గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

హాజరైన తాహసిల్దార్ కరుణశ్రీ, ఎస్సై వెంకన్న





గుర్రంపోడ్‌శేషి – 17(ప్రజా న్యూస్)

మండల కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం శనివారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. శ్రీరామ్ యూత్ భవానీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృతీయ సంవత్సర దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గత మూడు సంవత్సరాలుగా అమ్మవారి విగ్రహాన్ని విరాళంగా ఇస్తూ ఉత్సవాల విజయవంతానికి తోడ్పడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేడి వెంకన్న ఈ సంవత్సరం కూడా అమ్మవారి విగ్రహాన్ని బహుకరించారు ఆయనను పలువురు శాలువాలతో సన్మానించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ కరుణశ్రీ, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న హాజరయ్యారు. మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్,స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య, వెలుగు యాదయ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. విగ్రహాన్ని విర ఈ అన్నదాన కార్యక్రమానికి మరియు ఉత్సవాల నిర్వహణకు వివిధ రూపాల్లో ఆర్థికంగా, వస్తు రూపంలో సహకరించిన దాతలను ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ముఖ్య అతిథులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాల విజయవంతంలో దాతల పాత్ర ఎంతో అభినందనీయమని అతిథులు కొనియాడారు. వైభవంగా పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు మోపురి కిరణాచార్యులు, గురుస్వామి మోపురి గోవర్ధన చారి, రవీశ్వర్ బాబు, మురళి చారి వేదమంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ అన్నదాన మహోత్సవంలో వనమాల మహేందర్, సంతోష్ రెడ్డి, బాలాజీతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, దీక్షా స్వాములు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

నాచారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



ఉప్పల్,నాచారం ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 17 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

నాచారం డివిజన్ 21 పరిధిలో చేపట్టనున్న 2 కోట్ల 11 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ మరియు మేడల మల్లికార్జున్ గౌడ్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది 1.దుర్గానగర్ మరియు బాబా నగర్ బై లైన్ రోడ్లు రూ. 44.90 లక్షల నిధులతో. 2.హనుమాన్ నగర్, బాబా నగర్ కాలనీ (ఎస్ ఫ్యాక్టరీ) రూ. 42.80 లక్షల నిధులతో.3.రామిరెడ్డి నగర్ కాలనీ రూ. 44.30 లక్షల నిధులతో.4.కార్తికేయ నగర్ కాలనీ రూ. 44.90 లక్షల నిధులతో.5.గాంధీ నగర్ కాలనీ.రూ. 34 లక్షల నిధులతో వివిధ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో డిఇ సాయి పృధ్వి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

సింహాద్రీశుడికి విరాళాలు సమర్పించిన భక్తులు...

- శాశ్వత అన్నప్రసాదానికి రూ. 1,00,000/-,

- చందన సమర్పణకు రూ. 60,000/- విరాళం అందజేత...



విశాఖపట్నం, అక్టోబర్ 17: ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.

సింహాచల క్షేత్రంలో కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి నిత్య అన్నదాన పథకానికి మరియు చందన సమర్పణకు విజయనగరానికి చెందిన భక్తులు విరాళాలు సమర్పించారు.విజయనగరం (కృష్ణరాజపురం, రింగ్ రోడ్) నివాసితులు శ్రీ కలగర్ల రాంబాబు, శ్రీమతి గీత దంపతులు స్వామివారి సన్నిధిలో ఈ విరాళాలను నగదు రూపంలో చెల్లించారు:శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకం: కలగర్ల గీత పేరిట శాశ్వత అన్నప్రసాద విరాళంగా రూ. 1,00,000/- (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) దేవస్థానానికి అందజేసి బాండ్‌ను (బాండ్ నెం: 2680) పొందారు.చందన సమర్పణ విరాళం: స్వామివారి చందన సమర్పణ నిమిత్తం అదనంగా రూ. 60,000/- (అక్షరాలా అరవై వేల రూపాయలు) విరాళంగా చెల్లించి, సంబంధిత రసీదును (రసీదు నెం: 4184) అందుకున్నారు.అనంతరం, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ పిల్లా శ్రీనివాసరావు దాతలకు అన్నదానం బాండ్‌ను మరియు రసీదులను లాంఛనంగా అందజేశారు.

ఎన్ ఎస్ పి కెనాల్ లో కొట్టుకొచ్చిన మృతదేహం



చిలుకూరు అక్టోబర్ 17(ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)

చిలుకూరు ఎస్సై బి. మోహన్ బాబు శనివారం ప్రెస్ మీట్లో మాట్లాడతూ పెన్ పహాడ్ మండలం దోసపాడు గ్రామానికి చెందిన కడమంచి శ్రీరాములు దంపతులు శుక్రవారం నాడు ఉదయం సరుకుల నిమిత్తం సూర్యాపేటకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా వారి చిన్న కూతురైన పది సంవత్సరాల పాప కడమంచి కామాక్షి ఇంట్లో కనపడకపోవడంతో చుట్టుపక్కల వెతకగా వారి ఇంటి పక్కనుండే వెళ్లే ఎన్ ఎస్ పి కెనాల్ ఒడ్డున తన యొక్క దుస్తులు కనబడడంతో వారు అనుమానంతో చుట్టుపక్కల వెతికిన తన జాడ లేకపోవడం కారణంగా తను కాలువలో జారిపడిందని అనుమానించి కాలువ వెంట వెతుక్కుంటూ రాగా కామాక్షి యొక్క మృతదేహం శనివారం నాడు కాలులో కొట్టుకొని రాగా చెన్నారి గూడెం గ్రామ శివారులో గుర్తించి పోలీసు వారికి సమాచారం అందించగా పోలీస్ వారు అక్కడికి చేరుకొని మృతి దేహాన్ని వెలికి తీసి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినారని తెలిపినారు....

78వ వార్డు వైసిపి అభ్యర్థిగా పీలా మాధవి నామినేషన్...

సింధియా, అక్టోబర్ 17 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.

మహా విశాఖ నగర పాలక సంస్థ 78వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పీలా మాధవి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. దప్పువాయిద్యాల నడుమ వార్డు పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు, స్థానిక ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పీలా మాధవి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ లీగల్ సెల్ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్న తాను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అందరికీ న్యాయంతో కూడిన అభివృద్ధి అనే నినాదంతో విశాఖ నగరాన్ని ముఖ్యంగా 78వ వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా మెరుగైన విశాఖను నిర్మించుకోవాలనే ఆలోచనతో ప్రజా సేవకు సిద్ధమవుతున్న తనను 78వ వార్డు ఓటర్లు ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

- త్రిపురారంలో 51 మంది లబ్ధిదారులకు రూ.51.05 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

- ఒక్కో లబ్ధిదారునికి రూ.1,00,116 ఆర్థిక సాయం

అందజేసిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



త్రిపురారం మండలం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం:
పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తెలిపారు. త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున మొత్తం రూ.51,05,916 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు ఆడబిడ్డల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అందోల్ నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



ప్రజా న్యూస్ అక్టోబర్ 17 అందోల్ ప్రతినిధి ఎండి ఆబిద్
అందోల్ నియోజకవర్గం ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు. బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులందరికీ , అక్క చెల్లెమ్మలకు, రంగురంగుల పూలతో బతుకమ్మ ఆటలు పాటలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని మంత్రి అన్నారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ప్రతి ఇంట ఆనందం, వెల్లివిరియాలనీ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సంతోషాలు సిరి సంపదలు ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

హుజూర్‌నగర్ 24వ వార్డులో అమ్మవారి పూజల్లో పాల్గొన్న పిల్లుట్ల రఘు

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు పండుగ శుభాకాంక్షలు



హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:
హుజూర్‌నగర్ పట్టణంలోని 24వ వార్డు చింతల బజార్‌లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు, స్థానిక ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు భక్తి భావంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకుడి సోదరి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహణ



అక్టోబర్ 17, ప్రజా న్యూస్ అందోల్ ప్రతినిధి ఎం.డి. అబీద్
అందోల్‌జోగిపేట ప్రాంతానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడి ఇమ్రాన్ ఖాన్ సోదరి వివాహ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు, స్నేహితులు, బంధువులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు ఉత్సాహంగా పాల్గొని నూతన దంపతులను అభినందించారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్..

దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 17 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.
సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంట రోడ్డు, శాంతినగర్ వద్ద కసిని చంద్రకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గాభవాని అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని శ్రీ జయదుర్గాదేవి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, విఠల్,



మోహన్, చక్రపాణి, కసిని చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్. అక్టోబర్.17 ప్రజా న్యూస్ నెట్వర్క్..
దేవి శరన్నవరాత్రుల పవిత్ర పర్వదినాలను పురస్కరించుకొని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, డీ నగర్ (చింతల్), ద్వారకా నగర్, అంబేద్కర్ నగర్ మరియు రాఘవేంద్ర కాలనీలలో కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి, 7వ రోజు శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకొని..అనంతరం సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి వీరభద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి



మండపాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు


మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో జిల్లా విజిలెన్స్ కమిటీలో హుజూర్‌నగర్ నాయకులకు అవకాశం

- గల్లా వెంకటేశ్వర్లు, పోతుల జ్ఞానయ్యకు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

- ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు

హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, పోతుల జ్ఞానయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియామకం కావడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో వీరిద్దరికీ అవకాశం లభించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ అజీజ్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ప్రజలకు న్యాయం జరిగేలా బాధ్యతతో పనిచేయాలని, పార్టీ తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గొట్టే రామయ్య, అట్లూరి హరిబాబు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఎంఏ అబ్దుల్ మజీద్ భాయ్, సమ్మెట సుబ్బరాజు, ముషం సత్యనారాయణ, కోలపూడి యోహాన్, తేజ సైదులు నాయక్, కోల నాగేశ్వరరావు, పి. రామ్మూర్తి, బొడ్డు



గోవిందరావు, కస్తాల దిల్, ఎస్కే బిక్కన్ సాబ్, కోలా మట్టయ్య, బంటు సైదులు, రాము రవి, రాములు, వీరబాబు, జ్యోతి, రజాక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై భారీ గుంత.. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభన

- గుంతలో ఇరుక్కుని పంచర్ అయిన లారీ.. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

- వెంటనే స్పందించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయించిన ఎస్ఐ చలికంటి నరేష్

హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్ మధ్య ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. గుంతలో లారీ ఇరుక్కుని టైరు పంచర్ కావడంతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో సుమారు గంట నుంచి రెండు గంటల వరకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న హుజూర్‌నగర్ ఎస్ఐ చలికంటి నరేష్ వెంటనే సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. పోలీసుల చొరవతో ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనదారులకు ఉపశమనం కల్పించారు. జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చడంతో పాటు రహదారిపై ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోహైల్ ఖాన్ జన్మదిన వేడుకలు

జోగిపేట, అక్టోబర్ 17: ప్రజా న్యూస్ ప్రతినిధి ఎం.డి. అబీద్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోహైల్ ఖాన్ జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయడంలో సోహైల్ ఖాన్ మరింత ముందుకు సాగాలని నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసుల అవగాహన

- బతుకమ్మ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ సూచన

- సైబర్ నేరాల నివారణ, డయల్ 112 సేవలపై గ్రామస్థులకు అవగాహన

మునగాల మండలం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్.అబ్దుల్ రజాక్ :

మునగాల మండలంలోని నరసింహులగూడెం గ్రామాన్ని మునగాల సీఐ సందర్శించి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శాంతిభద్రతలను కాపాడుకోవడం, బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాలల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, దాని ఉల్లంఘనలకు ఉండే చట్టపరమైన పరిణామాలను వివరించారు. గ్రామంలో రాజకీయ విభేదాలు, వ్యక్తిగత కక్షలకు తావివ్వకుండా పరస్పర సహకారంతో ఐక్యతను కాపాడుకోవాలని కోరారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, సమస్యలు



ఎదురైతే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

హుజూర్‌నగర్‌లో ఫోకస్ వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

- క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదలను పెంపొందిస్తాయి

- టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

హుజూర్‌నగర్ పట్టణంలో ఫోకస్ వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో వన్‌డే సీనియర్ వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణ ఎస్ఐ నరేష్, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, 5వ వార్డు కౌన్సిలర్ సుష్మ మురళి, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్, శీలం శ్రీను కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో రెండో బహుమతిని అందించేందుకు ముందుకు వచ్చిన 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్‌ను ఫోకస్ వాలీబాల్ క్లబ్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కావాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి: ఇస్లావత్ రాంచందర్ నాయక్

- సత్యం పహాడ్ తండాలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

త్రిపురారం మండలం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం:

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలం సత్యం పహాడ్ తండా గ్రామపంచాయతీలో ఖమ్మంనల్లగొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఇస్లావత్ రాంచందర్ నాయక్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు జరిగేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, ఇతర అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న పట్టభద్రులు దసరా సెలవులకు స్వగ్రామాలకు వచ్చినప్పుడు వారిని సంప్రదించి ఓటు నమోదు చేసుకునేలా చొరవ చూపాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో



బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని ఇస్లావత్ రాంచందర్ నాయక్ పిలుపునిచ్చారు.

మట్టపల్లి చెక్‌పోస్ట్ వద్ద తృటిలో తప్పిన పెను ప్రమాదం

- ఆంధ్రతెలంగాణ సరిహద్దు బ్రిడ్జి వద్ద రోడ్డుకు అడ్డంగా బోల్తాపడిన భారీ ట్యాంకర్

- క్రేన్ సహాయంతో ట్యాంకర్‌ను తొలగించిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్.. డ్రైవర్‌పై కేసు నమోదు

మఠంపల్లి మండలం, అక్టోబర్ 17, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం మట్టపల్లి చెక్‌పోస్ట్ సమీపంలో భారీ ట్యాంకర్ అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ సరిహద్దులోని బ్రిడ్జి వద్ద ఈ ఘటన చోటుచేసుకోవడంతో ట్యాంకర్ రోడ్డుకు అడ్డంగా పడిపోయి ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న మఠంపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వెంటనే సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్రేన్ సహాయంతో ట్యాంకర్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పడంతో



వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ ఘటనకు



సంబంధించి నిర్లక్ష్యంగా వాహనం నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

బాపూజీ శాఖ గ్రంధాలయానికి పుస్తకాలు బహుకరణ

చిలుకూరు అక్టోబర్ 17 (ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)



చిలుకూరు మండల కేంద్రంలోని శనివారం బాపూజీ శాఖ గ్రంధాలయానికి మండల ఆర్యవైశ్య సంఘం వారు యాభై వేల రూపాయల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కు అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు దాతలు సహకరించాలని వారు సభాముఖంగా కోరారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, గ్రంథాలయం చైర్మన్ గర్నే శేషగిరిరావు,కొడారు వెంకటేశ్వర్లు, ఓరుగంటి కిట్టు,గంగాధర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సొందు గ్రామ పెద్దలు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్. అక్టోబర్ .17 ప్రజా న్యూస్ నెట్వర్క్ .



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ పరిధిలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రుల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దేవి నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని వారు శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ నర్సింహా రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డీసీసీ సభ్యులు రావూరి మౌళేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు వారాగాని వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నాయకులు టేకుల ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం, లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మీ దేవికి కరెన్సీ నోట్ల దండల అలంకరణ ప్రత్యేక కుంకుమ పూజ

చిలుకూరు అక్టోబర్ 17(ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)



చిలుకూరు మండల కేంద్రంలోని ఒకటోవ వార్డు యువ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడోవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవిగా కరెన్సీ నోట్ల దండల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ కరెన్సీ నోట్ల దండలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మధ్యాహ్నం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించి, కుంకుమార్చనతో భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమ పూజ అనంతరం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వర్షాన్ని అమ్మవారి ఆశీస్సులుగా భావిస్తూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని శ్రీ మహాలక్ష్మీ దేవి ఆశీస్సులు పొందారు. యువ యూత్ సభ్యులు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు..

అమ్మవారి పూజలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 17 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):



ఉప్పల్ భారత్‌నగర్‌లో టీమ్-1 లిటిల్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన మహా చండీ హోమంలో రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కరువు కాటకాలు లేకుండా, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అలాగే ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రవి, బొట్టు టింకు, నక్క శివ, రాము, రాజేష్ యాదవ్, భువనేష్ యాదవ్, జశ్వంత్ యాదవ్, హరీష్ యాదవ్, మహేష్ యాదవ్, ప్రాణేష్ యాదవ్, దినేష్, నందీశ్వర్, సన్నీ, ప్రణయ్, అభిషేక్, పండు, శివ, భాను, లడ్డూ, సందీప్, జి. మణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.